**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.01.2019.**

# <u>మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితులకు జరిమానా విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని మాచవరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.121/2017 సెక్షన్ 324, 323, 509 ఐ.పి.సి.** కేసులో నిందితులైన విజయవాడ, మొగల్‌రాజపురం, మధుప్లాజాకు చెందిన తోట రమణకుమార్(45), అతని భర్య అయిన తోట విజయలక్ష్మీ(39)లపై ది.21.01.2019న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, మొగల్‌రాజపురం, మధుప్లాజాకు చెందిన తాటిమాకుల సరళకుమారి అను ఆమెకు మరియు పై ఇద్దరి నిందితులకు అపార్టమెంట్‌లో ఉన్నటువంటి చిన్న చిన్న పాత గొడవల నేపథ్యంలో ది.03.03.2017 సాయంత్రం 04.30 గంటల సమయంలో తన ఇద్దరు కుమార్తెలను రమణకుమార్ మరియు విజయలక్ష్మీలు ఇద్దరు సరళకుమారి ఇద్దరు కుమార్తెలను వారి ఇంటిలోకి రమ్మని తన పెద్ద కుమార్తెను వంటపాత్రల సహాయంతో తలపైన కొట్టి తన చిన్న కుమార్తెను తొడమీద కొరకడం జరిగింది. అంతట తన కుమార్తెలను కొడుతుండటం గమనించి వెళ్ళగా తననుకూడా కొట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వి.జానకీరామయ్య గారు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, మొగల్‌రాజపురం, మధుప్లాజాకు చెందిన తోట రమణకుమార్(45), అతని భర్య అయిన తోట విజయలక్ష్మీ(39)ను ది.05.03.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితులైన విజయవాడ, మొగల్‌రాజపురం, మధుప్లాజాకు చెందిన తోట రమణకుమార్(45), అతని భర్య అయిన తోట విజయలక్ష్మీ(39)లపై న్యాయ స్థానంలో నేరం రుజువైనందున 4వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.21.01.19న నిందితునకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---